లోభి ఆదర్శాల ఫలితం :

# డబ్బు మరణాన్ని జయించింది!

అనిశెట్టి
అప్పారావు

•

కులమో ఫలమో కల ప్రతివాడు కోర్దోగోపోప్పే పదవులకి ప్రాకులాడడం కద్దు వెంకట్రాముడు నాల్గు పిక్కెలున్నవాడు ఆయన వెల్గించలేకపోయినా, కొడుకు ఛైర్మెనైతే చూడాలని వెంకట్రాముడిగారికి కోరిగ్గావుండేది

నాల్గయిదువేలు దుబారా అవుతుందని సోమనాధుడు లోలోపల మధనపడ్డాడు కానీ—వెంకట్రాముడిగారి తుదికోర్కె తీర్చడం కాడు కనీస ధర్మం.

సోమనాథుడు ఛైర్మేను అయ్యేడు,

ఇదంతా తండ్రి హయాంలోనే జరిగింది.

★

కానీ ఈ సందర్భంలో నిజంగా సోమనాధుడే తండ్రిని చంపాడని చెప్పొచ్చు. తండ్రి మరణ శయ్యపై వున్నాడు

కుట్రలు పన్నిన మురాదార్లు, చచ్చిన లక్షాధికార్లు! వెంకట్రాముడుగారు వాళ్ళల్లోనే కలుస్తారు ఆయన హోదాకు భంగంరాకూడదు మరి! తండ్రి మంచం ప్రక్క, సోమనాధుడు ఈజీఛైర్ లో పడుకున్నవాడల్లా, కళ్ళముందు ఏదో భావం మెరిసి భయపడ్డాడు.

తండ్రి లోభి ఆయనకోసం తన ఛైర్మేనీ కోసం డబ్బుకి వెనుదీయలేదు,

అవి అతని ఛైర్మేన్ రోజులు. డబ్బు పాడు పెట్టాడు

అది తండ్రికి మనోవ్యాధి, ఆ హోదాలోని అప్పటి ఈర్ష్యా మోజూ-ఇప్పుడతనిలో లేవు.

మళ్ళీ మెరుపు

పెద్దవారితో పరిచయమవుతుందనే సదుద్దేశంతో- తండ్రి క్లబ్బులో చేరమన్నాడు. కానీ-అది కాక్టైల్, స్పెకెస్ప్రిస్, ఇస్పేటానులకు దారి తీసింది.

అతని నౌనలు ఆదురుతున్నది.

"సోమూ నీ కడుపున చెడబుట్టాడు"—దగ్గర వాళ్ళు.

"మన వంశంలో విషంమొక్క"—అయిన వాళ్ళు.

"ఎంతమంచివాడు! డబ్బంటే నీళ్ళప్రాయం" కానివాళ్ళు.

కానీ, నేను సోమనాధుడు 'బిజిని' వాడంటాను ఎంతడబ్బున్నా లోభి తినలేదు. కానీ అవుసరంకొద్దీ ఖర్చుపెట్టాలని తెలుసు.

★

నేను వాళ్ళను అడుగుతున్నాను! అవన్నీ సో- బుద్ధిపూర్వకంగా తనకోసం చేసుకున్నవా? నేనలా కాదంటాను అవన్నీ తండ్రి తృప్తికోసం, తండ్రిమోజు భ్రాంతి తీర్చాలని, తండ్రి ఆదర్శాల కోసం.

★

అవి ప్రపంచాన్ని యుద్ధం ముంచెత్తుకొచ్చిన రోజులు. వెంకట్రాముడిగారికి లక్షలు గడించి పెట్టినవి. ఆయన అంతగా చదువుకున్నవాడు కాదు అ పరిస్థితులు తండ్రిని నొక్కినవి. పైగా సో కి చదువు నీళ్ళు సరిపడలేదు.

తండ్రి అమూల్యంగా అన్నాడు "విద్య పనికిమాలినది వాడు సంపాదించలేడు. సోమరిపోతు-" విద్య ఆయన కళ్ళకు పశురూపంలో అవుపడి వుండవచ్చు కొడుకు చదువుకు స్వస్తి చెప్పించాడు.




ఉబ్బసానికి ఊపిరితిత్తుల వ్యాధులకు పురోహిత్ వారి శ్వాసహారి వాడాలని వైద్యులు చెప్తుతారు. ఇతర మందులచే ఉబ్బస వ్యాధి త్వరగా కుదుర్చవచ్చుననుట అబద్ధము. అవి వ్యాధిని నిర్మూలించక లక్షణాలను అణచిపెట్టి మరింత జాస్తిఅగునట్టు చేస్తాయి.

పురోహిత్ వారి శ్వాసహారి శాశ్వతంగా వ్యాధిని కుదుర్చును. మీరు సుఖంగా నిద్రపోతారు. సుఖంగా భోజనం చేస్తారు. బాగా అరిగించుకుంటారు క్రమముగా ఆరోగ్యం బాగుపడుతుంది. మీ ఊపిరితిత్తులు బలపడును. ఉబ్బసం శాశ్వతంగా తగ్గిపోతుంది.

రు. ౬-6-0, ౯ 12-0, 10-0-0 ల ధరలలో, , 6, 1౨ ఔన్సుల సీసాలు లభ్యమగును. కావలసినవారు

ఇంగ్లీషులో జాబులు వ్రాయాలి.

తయారుచేయువారు :

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,
కొల్హాపూర్.

స్టాకిస్ట్సు: మెసర్స్ అప్పా & కో.,
కెమిస్ట్సు, సైనాబజార్, మద్రాసు.

ఉబ్బసాన్ని పోగొట్టేందుకు
డాక్టర్ల మంచి మందు
శ్వాసహారి



పురోహిత్ శ్వాసహారి

DR PUROHIT PHARMACY, KOLHAPUR


కానీ ఎవరైనా నన్ను సలహా అడిగితే ఇలా చెప్పివుండేవాణ్ణి "యుద్ధంరోజులు గనుక లక్షలు పోసుకున్నారు. అవే వస్త్రోత్పత్తి సమృద్ధిగా వుండే రోజుల్లో చదువుకున్నవాడివే రోజులు, అప్పుడు వాడిసంపాదన విద్యముందు దిష్టిబొమ్మ. అప్పుడు తన అభిప్రాయం మార్చుకుని తండ్రి సోని చదవేసివుండే వాడేమో!"-

★

"వెంకట్రాముడుగారు పరమపదిస్తారు, ఇంకొక గంట"-డాక్టర్లు.

"వెంకట్రాముడిగారికి మహాదశ పట్టబోవుచున్నది-అదే అంతిమదశ" భవిష్యత్తు నెరిగినవాళ్లు వెంకట్రాముడిగారికి సో. బాల్యంలోని దినచర్య గుర్తువచ్చి వుండవచ్చు సోను మూగ కళ్ళతో పిలచి తండ్రి ఏదో చెప్పాడు మరుక్షణంలో సేవకులు చెదలుపట్టిన బీర్వా నొకదానిని తెచ్చి శుభ్రంచేసి తండ్రిముందు పెట్టారు, అది సో- బాల్యంలోని గుడ్డలబీర్వా, దాచుకోమని తండ్రి బాల సోమూకు ఇచ్చిన డబ్బు అందులో వుండితీరాలి కొడుకు ఖర్చుగాడో కాదో ఇప్పుడు తెలుస్తుంది తండ్రి గుడ్డల అరలు వెలికాడు- గలగలమని చిల్లరడబ్బులు క్రింద పడిన శబ్దం, వాటిపై జార్జి, విక్టోరియా రాణీముద్రలు కొడుకు పదిలంగా వుంచాడు- దమ్మిడీ వెచ్చబెట్టలేదు- కొడుకుస్వభావం- తెలిసొచ్చింది- సో- తండ్రిని మించిన కొడుకనీ, అవన్నీ తండ్రి తృప్తికోసం, తండ్రి ఆదర్శాలకోసం, చేసినపనీ- వెంకట్రాముడిగారిలోని, తండ్రి, అనుకున్నాడు- తండ్రి ముఖముమీది అనుమానపు తెర తొలగినట్లయింది- తండ్రి కళ్ళల్లో చిరునవ్వు-

డబ్బు మరణాన్ని జయించింది-

తాత్కాలికంగానే కావచ్చు- ఎల్లాగైతేనేం వెంకట్రాముడుగారు మృత్యుంజయుడు-

కొడుకు లోలోపల సంతోషించాడు-

ఇప్పుడు, వెంకట్రాముడుగారు నిక్షేపంగా, గునపంలా వున్నారు-